ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04.08.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రాల సమ్మిళిత , వేగవంతమైన వృద్ధిపైనే దేశాభివృద్ధి ఆధారపడిందనీ , ఉత్తమ విధానాలు, అనుభవాలనుంచి గవర్నర్లు పరస్పరం నేర్చుకుంటూ ముందుకు సాగాలనీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు.

2. అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల 32 వ సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న న్యూఢిల్లీలో ప్రారంభించారు.

3. సిమ్లా, మండిన్ జిల్లాల్లో కొండచరియలు విరిగిపడటంతో - భారత సైన్యం సహాయ చర్యలను ముమ్మరం చేసింది.

4. పారిస్ ఒలింపిక్స్, బ్యాడ్మింటన్ సెమీఫైనల్‌లో ఈ రోజు భారత షట్లర్ లక్ష్య సేన్ - డెన్మార్క్ కు చెందిన విక్టర్ అక్సెల్‌సెన్‌తో పోటీ పడతారు. బాక్సింగ్ క్వార్టర్ ఫైనల్ లో , లవ్లీనా బోర్గోహైన్ మహిళల 75 కిలోల విభాగంలో - చైనాకు చెందిన - లీ కియాన్‌తో పోటీపడతారు.

**PREZ- GOVERNORS CONFERENCE**

రెండు రోజుల గవర్నర్ల సదస్సు నిన్న ఢిల్లీలో ముగిసింది. రాష్ట్రపతి భవన్ లో జరిగిన గవర్నర్ల సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.... పరస్పర స్ఫూర్తితో సమగ్ర చర్చలు జరిపేందుకు గవర్నర్ల సమిష్టి కృషిని ప్రశంసించారు. వివిధ గవర్నర్ల బృందాలు తమ కార్యాలయ పనితీరును మెరుగుపరచడంతో పాటు, ప్రజల సంక్షేమం కోసం తమ విలువైన ఆలోచనలు , సూచనలతో ముందుకు వచ్చారని , ఈ సూచనలను అమలు చేస్తా రన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రాల సమ్మిళిత , వేగవంతమైన వృద్ధిపైనే దేశాభివృద్ధి ఆధారపడిందనీ , ఉత్తమ

విధానాలు, అనుభవాలనుంచి గవర్నర్లు పరస్పరం నేర్చుకుంటూ ముందుకు సాగాలనీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ప్రసంగిస్తూ... ఈ రెండు రోజుల సదస్సులో ముఖ్యమైన అంశాలను చాలా వివరంగా చర్చించారని అన్నారు. సమర్థవంతమైన పనితీరు కోసం ఆయా ప్రభుత్వాలతో సుస్థిరమైన సంప్రదింపులు కొనసాగించి, సమాచారం సేకరించేందుకు గవర్నర్‌లు వెనుకాడకూడదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ... రాజ్‌భవన్‌లలో ఆదర్శవంతమైన పాలనా ప్రక్రియలను రూపొందించాలని గవర్నర్‌లను కోరారు. రాజ్‌భవన్‌లు సమర్థవంతంగా పనిచేసేలా సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. గవర్నర్‌లు తమ పనితీరులో సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, డిజిటలైజేషన్‌ను ప్రోత్సహించాలని కోరారు.

**NSD**

## AGRICULTURE - DELEGATES

32వ అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల సదస్సు ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న న్యూఢిల్లీలో ప్రారంభించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ.. వ్యవసాయ రంగం కేంద్రప్రభుత్వ ఆర్థిక విధానానికి కేంద్రబిందువుపై ఉందని అన్నారు. భారత్ చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు పాలు, సుగంధద్రవ్యాల అతి పెద్ద ఉత్పత్తిదారిగా ఉందని అన్నారు. భారత్ రసాయనరహిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందని అన్నారు. 2024-25 కేంద్ర బడ్జెట్ లో సుస్థిర వ్యవసాయంపై దృష్టి సారించడం జరిగిందన్నారు భారత్ ఆహార నిల్వలు ఉన్న దేశమని, ప్రపంచ ఆహార, పోషకాహార భద్రతకు సంబంధించి భారత్ పరిష్కారాలు చూపడంలో నిమగ్నమై ఉందని ప్రధానమంత్రి అన్నారు. బంగ్లాదేశ్ నుండి వచ్చిన ప్రతినిధి హస్మిన్ మాట్లాడుతూ... ప్రపంచ వ్యవసాయ వస్తువుల ఉత్పత్తిలో భారత్ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. విభిన్న పర్యావరణ వ్యవస్థ లను తట్టుకుని వ్యవసాయ విద్య , మౌలిక సదుపాయాల్లో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. కెన్యా ప్రతినిధి డోడో మక్వాల్ మాట్లాడుతూ... వ్యవసాయంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని , ఇక్కడ జరుగుతున్న పరిశోధనలు అభినందనీయమన్నారు. సాంప్రదాయ వ్యవసాయ వృద్ధి ద్వారా ఇతర దేశాలకు ఆహార

పదార్థాలను సరఫరా చేయడంలో భారతదేశం పాత్రను ఆయన ప్రశంసించారు. జపాన్ ప్రతినిధి సోబ్రెన్ మాట్లాడుతూ... వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడంలో భారతదేశ సామర్థ్యాన్ని ప్రశంసించారు. సాంప్రదాయ వ్యవస్థలు , ఆధునిక సాంకేతికతలను ఉపయోగించుకోవడానికి భారతదేశం, ఇతర దేశాల మధ్య సహకారం అందించుకోవడాన్ని ఆమె ప్రస్తావించారు.

**NSD**

## ARMY - HP RELIEF

సిమ్లా, మండిన్ జిల్లాల్లో కొండచరియలు విరిగిపడటంతో - భారత సైన్యం మానవతా సహాయం, విపత్తు సహాయ కార్యకలాపాలను ముమ్మరం చేసింది . వరద బాధిత ప్రాంతం సమేజ్‌లో సహాయ రక్షణ చర్యల్లో భాగంగా దాదాపు 90 మంది ప్రజలను ఆర్మీ వైద్య శిబిరా నికి తరలించి చికిత్స అందించినట్లు సైన్యం తెలిపింది. ఇది సిమ్లా జిల్లాలోని రాంపూర్ సబ్-డివిజన్‌లోని ఝక్రి సమీపంలోని సమేజ్ గ్రామంలో బాధిత ప్రజలకు, నిత్యావసర వస్తువులు , ఆహారం, మందుల కోసం ఫుట్‌బ్రిడ్జిని నిర్మించింది . సహాయ రక్షణ చర్యల కోసం అదనపు బృందాలు, వనరులను సమీకరించామని, రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

## REV KERALA WAYANAD

కేరళలోని వాయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన నేపధ్యంలో విపత్తు నిర్వహణ మానవతా సహాయం బృందం అధునాతన పరికరాలు, భారీ మిషన్లు, 13 వందల మంది రెస్క్యూ టీం తో సెర్చ్ ఆపరేషన్ చేస్తున్నారు. 5వ రోజైన నిన్న సైన్యం, ఎన్డీఆర్ఎఫ్, ఇతర ఏజెన్సీలు ప్రభావిత ప్రాంతాల్లోని శిధిలాల కింద ఉన్న మృతదేహాల వెలికితీత కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం జావర్ రేడార్, నాలుగు రేకో రేడార్లను ఢిల్లీ నుంచి విమానాల ద్వారా తరలించింది.

NSD

## EVE SHEKHAWAT - HOSPITALITY EXPO

భారత్ ను ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చే శక్తి పర్యాటక రంగానికి ఉందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఢిల్లీలోని నోయిడాలో జరిగిన భారత అంతర్జాతీయ ఆతిథ్య ఎక్స్ పో 2024 7వ ఎడిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... పర్యాటకం, ఆతిథ్య పరిశ్రమలు రాణించేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని అన్నారు. గత ఆరేళ్లలో భారత ఆతిథ్య పరిశ్రమ మెరుగవ్వడానికి ఈ ఎక్స్ పో కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు.

NSD

## OLYMPICS - SCHEDULE

పారిస్ ఒలింపిక్స్ లో, ఈరోజు మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు సెమీఫైనల్‌లో భారత షట్లర్ లక్ష్య సేన్ - డెన్మార్క్ కు చెందిన టాప్ సీడ్ , మాజీ ఛాంపియన్ విక్టర్ అక్సెల్‌సెన్‌తో పోటీలో పోటీపడతారు. బాక్సింగ్ లో లవ్లినా బోర్గోహైన్ మహిళల 75 కిలోల విభాగం క్వార్టర్ ఫైనల్ లో చైనాకు చెందిన లీ కియాన్‌తో ఈ మధ్యాహ్నం పోటీపడతారు. పురుషుల హాకీ క్వార్టర్ ఫైనల్స్ లో భారత్, బ్రిటన్‌తో తలపడు తుంది. ఇదిలావుండగా, ఇప్పటివరకు పారిస్‌లో భారత్ మూడు పతకాలు సాధించింది.

**NSD**

## DG- BSF

సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బి) డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ చౌదరి - సరిహద్దు భద్రతా దళం డైరెక్టర్ జనరల్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. దల్జీత్ సింగ్ చౌదరి - ఉత్తరప్రదేశ్ కేడర్‌కు చెందిన సీనియర్ IPS అధికారి. ఈ ఏడాది జనవరిలో ఎస్ఎస్‌బీ డీజీగా బాధ్యతలు చేపట్టారు.

**NSD**

**CM TOUR:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కొత్త పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 12 రోజుల విదేశీ పర్యటనకు నిన్న బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నారు. ఈ

బృందం అమెరికాలోని న్యూజెర్సీ, వాషింగ్టన్ డిసి, న్యూయార్క్, శాన్ ఫ్రాన్సిస్కో తో పాటు దక్షిణ కొరియాలోని సియోల్ ను సందర్శిస్తుంది. అమెరికాలో నివసిస్తున్న రాష్ట్రానికి చెందిన ప్రవాస భారతీయులతో న్యూజెర్సీలో సమావేశం అవుతుంది. ఈనెల 5, 6 తేదీల్లో ఈ బృందం వాణిజ్యం, వ్యాపార వర్గాల వారిని న్యూయార్క్ లో కలుస్తారు. దీంతో పాటు పెప్సీ కో, హెచ్ సి ఏ కంప్యూటర్స్ తో కూడా ఈ బృందం సమావేశమవుతుంది.

**PN**

**ORGAN DONATION – ANUPRIYA**

14వ భారత అవయవదాన దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా నిన్న నిర్వహించారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్ ప్లాంట్ ఆర్గనైజేషన్ NOTTO న్యూఢిల్లీలో అవయవదాన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.

NSD

**SHUKLA MP-1 04.08.2024**

**PREZ- GOVERNORS CONFERENCE**

The two-day Conference of Governors concluded at Rashtrapati Bhavan yesterday. President Droupadi Murmu lauded the collective efforts of the Governors to have comprehensive discussions in the spirit of mutual learning. In her closing remarks, she appreciated that various groups of Governors came out with their valuable ideas and suggestions to improve the functioning of their office as well as for the welfare of people. She expressed the confidence that these suggestions will be implemented. The President said that the development of the country depends on the inclusive and accelerated development of the states and all states must move forward by learning from each other's best practices and experiences. President Droupadi Murmu said that in order to ensure that no eligible citizen is left out of public welfare programmes, the government has laid great emphasis on last-mile delivery and this has improved the lives of common citizens. Addressing the concluding session, Vice President Jagdeep Dhankhar said that the two-day conference had left an indelible imprint on the minds of all participants who discussed important issues in great detail. He said that the Governors should not hesitate in seeking information and maintaining

sustained communication with the respective state governments for effective functioning. In his address, Prime Minister Narendra Modi urged the Governors to evolve an ideal model of governance in Raj Bhavans. He said that there should be a consistent attempt to train the staff for the effective functioning of the Raj Bhavans. He also urged the Governors to embrace technology in their functioning and promote digitisation. After the perusal of all the reports presented by the groups of Governors, Union Home Minister Amit Shah appreciated their efforts and pointed out that all actionable points would be taken up to make the functioning of the Governors and the Raj Bhavans more effective.

**CB/Anand/0335**

**LEAD PM – ECONOMIST**: Prime Minister Narendra Modi has said that India is a food surplus country and engaged in providing solutions for global food security and global nutrition security. He said, government is strengthening the agriculture sector with reforms and measures aimed at improving the lives of farmers. Addressing the 32nd International Conference of Agricultural Economists in New Delhi today, Modi said, agriculture is the center of government's economic policy. He said, India is the largest producer of Millets, milk, pulses and spices. The Prime Minister said, India is promoting chemical-free natural farming. He said, in the Union Budget 2024-25, there is a big focus on sustainable agriculture.

**SHUKLA MP-I 04.08.2024**

**AGRICULTURE - DELEGATES**

Foreign delegates at 32nd International Conference of Agricultural Economists (ICAE) have hailed India's agricultural potential and its overall growth story. The 6-day event saw participation of distinguished international delegates who praised India's agricultural achievements and innovations. Prime Minister Narendra Modi inaugurated the conference in New Delhi yesterday, which is being attended by delegates from 75 countries. Hasmin, a delegate from Bangladesh, praised India's standing in the global agricultural scenario, saying the country has been a leading producer of many agricultural items. She said, India's diverse ecosystems and agricultural education infrastructure play a crucial role in its agricultural success. Kenyan delegate Dodo Makwal said, India is rapidly developing in agriculture, and the research being conducted here is commendable. He hailed India's role in supplying food to other countries through its traditional

agricultural growth. Sobren, a Japanese delegate, praised India's ability to produce and export a variety of agricultural products. She emphasised the importance of collaboration between India and other countries to leverage traditional systems and modern technologies. Addressing the conference, PM Modi said that India has emerged as a food surplus country with a robust agriculture sector. He said India is ready to share its experience to help solve the global problem of hunger and malnutrition amid the challenges posed by climate change.

**IANS/0510**

**SINGHAL EP-1 03-08-2024**
**EVE SHEKHAWAT - HOSPITALITY EXPO**
Union Tourism and Culture Minister Gajendra Singh International Hospitality Expo has said that tourism has the potential to drive the Indian economy to become the third largest in the world. Addressing the gathering at the inaugural ceremony of the 7th Edition of India International Hospitality Expo 2024 in Greater Noida, Mr. Shekhawat emphasised that the government is committed to excelling in tourism and hospitality. He said that the International Hospitality Expo has played a significant role in advancing India's hospitality industry over the past six years. Mr Shekhawat highlighted that tourism in India holds numerous opportunities. Mr. Shekhawat said that Agriculture and Tourism are the two key sectors in the country that can serve anything and everything that people desire. He further said that the tourism sector could significantly contribute to making India a developed nation by 2047.
**<><>PALLAVI/1551**
**SANJIO : SAPNA DP-I 03.08.2024**
**REV KERALA WAYANAD**
In Kerala, the humanitarian assistance and disaster relief by the army is continuing in the landslide hit areas of Wayanad district. Search operations started for the 5th day today with more than 1,300 rescuers, and heavy machinery and sophisticated equipment. Rescue workers comprising the Army, NDRF and other agencies have fanned out in the affected area in their bid to look out for more bodies. Following a request by the state government, the army said it will airlift a Xaver Radar, four Recco radars along with operators from Delhi today, for deep search among the debris. It said the relief effort is being undertaken today mainly to recover bodies and to restore essential services.

**<><> Raj Mohan/Kochi/Mail/1137 hrs**

**CM TOUR**: Chief Minister Revanth Reddy left for a foreign tour to attract new investments to the State. He departed for the United States from Rajiv Gandhi International Airport (RGIA), Shamshabad this morning. He was accompanied by are IT and Industry Minister Sridhar Babu and Chief Secretary Shanti Kumari. The team will visit New Jersey, Washington DC, New York, San Francisco, and Seoul, South Korea. According to official sources, tomorrow a gathering of Telangana expatriates living in New Jersey will take place. The team will meet with members of business and commercial groups in New York on August 5 and 6. In addition, the team will meet with PepsiCo and HCA Computers. Later that day, they will travel to Washington, DC to have talks with representatives of the World Bank. The Chief Minister will meet with Apple's manufacturing team, TriNet's CEO, and other business representatives. There will be meetings with representatives from Google, Amazon, and other companies, followed by an evening meeting with expatriate Telangana residents in San Francisco. The team will subsequently leave San Francisco on August 10 for Seoul.

**SHUKLA MP-1 04.08.2024**

**DG- BSF**

Director General of Sashastra Seema Bal (SSB) Daljit Singh Chawdhary has taken over the additional charge of Director General, Border Security Force. Mr Chawdhary is a senior IPS officer of Uttar Pradesh cadre. He assumed the charge of DG SSB in January this year.

CB/**Anand/0340**

**SHUKLA MP-I 04.08.2024**

**ARMY - HP RELIEF**

Indian Army has intensified its ongoing Humanitarian Assistance and Disaster Relief operations in Himachal Pradesh by mobilising several resources following the cloudburst and landslides in Shimla and Mandi districts. Army said, as part of the assistance and relief operations at flood-hit Samej, around 90 civilians were moved and treated at the Army's medical camp. It has also constructed an improvised footbridge for affected civilians and essential commodities, and providing food and medicines to the affected people at Samej village near Jhakri in Rampur sub-division of Shimla district. Road towards the incident site, blocked due to land shift, has been repaired by the Engineer Task Force. Defence Ministry said that additional teams and resources have been mobilised and deployed for search and rescue

operations. Army officials continue to work in close coordination with the state rescue team and civil administration.

**IANS/0450**

**SHUKLA 04.08.2024**

**OLYMPICS - SCHEDULE**

At the Paris Olympics, Lakshya Sen, the lone Indian shuttler in the fray, will face top seed and former champion Viktor Axelsen of Denmark in the semifinals today at 3:30 PM IST. A victory would secure Lakshya a spot in the final and ensure him a medal. Tokyo Olympics medallist boxer Lovlina Borgohain will compete against China's Li Qian in a quarterfinal bout in the Women's 75kg category at 3:02 PM IST. The men's hockey team will begin its quest for a spot in the semifinals when it takes on Great Britain in the quarterfinals at 1:30 PM IST. A win would advance India to the last four for the second consecutive Olympics and put them in contention for medals.

**CB/SUDHIR/IANS/0348**